SRI TV

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 12 ఫిబ్రవరి 2022

నిరుద్యోగులకు మద్దతుగా ప్రభుత్వాన్ని ప్రశ్నించిన జనసేనాని !!

* **నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి వైసీపీ ప్రభుత్వానికి కార్యాచరణ ఉందా?**
* **నిరాశానిస్పృహలతో యువత ఆందోళనలో ఉన్నారు.**

అధికారంలోకి వచ్చాక న్యూ ఇయర్ గ్రీటింగ్స్ తోపాటు జాబ్ క్యాలెండర్ ఇచ్చేస్తా... ఏటా 6 వేల పోలీసు ఉద్యోగాలు, పాతిక వేల టీచర్ పోస్టులు ఇస్తాను అంటూ ముద్దులుపెట్టి మరీ చెప్పారు. మెగా డి.ఎస్సీ లేదు, పోలీసు ఉద్యోగాల భర్తీ లేదు. గ్రూప్ 1, గ్రూప్ 2 ఉద్యోగాల నోటిఫికేషన్లు రావడం లేదు. పరిపాలనలోకి వచ్చిన రెండేళ్ల తరువాత 10 వేల ఉద్యోగాలతో క్యాలెండర్ వేశారు... అవి ఇప్పటికీ భర్తీ కాలేదు. నిరాశనిస్పృహలతో నిరుద్యోగ యువత ఆందోళన చెందుతున్నారు. అధికారంలోకి వచ్చేందుకు హామీలు ఇచ్చారు. ఇప్పుడు వాటిని నెరవేర్చడం మరచిపోయారు. మాకు ఉద్యోగాలు ఏవి అని కలెక్టరేట్ల దగ్గరకు వెళ్ళి యువత అడిగితే లారీ ఛార్జీలు చేయించి అరెస్టులు చేస్తున్నారు. రాష్ట్రంలో 30 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారు. వాళ్ళకు ఉద్యోగాలు కల్పించేందుకు అవసరమైన యాక్షన్ ప్లాన్ అనేది ఈ ప్రభుత్వం దగ్గర ఉందా? నిరుద్యోగ యువతకు మేలు చేసే విధంగా ఉద్యోగాల నోటిఫికేషన్లు విడుదల కోసం ముఖ్యమంత్రి ఎన్ని సమీక్ష సమావేశాలు నిర్వహించారు... వాటిలో నిర్ణయాలు ఏమిటి? అమలు ఎంత వరకూ వచ్చిందో యువతకు వైసీపీ ప్రభుత్వం సమాధానం చెప్పాలి. మెగా డి.ఎస్సీ ప్రకటన ఎప్పుడు చేస్తారు...? 6వేల పోలీసు ఉద్యోగాల భర్తీ ఎప్పుడు జరుగుతుందో తెలియచేయాలి. బిఈడీ చేసి టీచర్ ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న వాళ్ళు.. వివిధ ఉద్యోగాలకు సన్నద్ధం అవుతున్న వాళ్లు నోటిఫికేషన్లు లేకపోవడంతో వయో పరిమితి దాటిపోతోందనే ఆందోళనలో ఉన్నారు. యువత ఆందోళన అనేది ఈ ప్రభుత్వానికి అర్థమవుతోందా? అర్థమైనా అర్థం కానట్లు ఉందా అనే సందేహం కలుగుతోంది. ఉద్యోగాలు, ఉపాధి కల్పన అంటే తమవాళ్ళకు సలహాదారు పోస్టులు ఇచ్చుకోవడం, వాటిని పొడిగించడం కాదని పాలకులు గుర్తించాలని పవన్ కళ్యాణ్ తెలిపారు.

జనసేన JANASENA

11-02-2022

నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి వైసీపీ ప్రభుత్వానికి కార్యాచరణ ఉందా?

*** నిరాశానిస్పృహలతో యువత ఆందోళనలో ఉన్నారు**

అధికారంలోకి వచ్చాక న్యూ ఇయర్ గ్రీటింగ్స్ తోపాటు జాబ్ క్యాలెండర్ ఇచ్చేస్తా... ఏటా 6 వేల పోలీసు ఉద్యోగాలు, పాతిక వేల టీచర్ పోస్టులు ఇస్తాను అంటూ ముద్దులుపెట్టి మరీ చెప్పారు. మెగా డి.ఎస్సీ లేదు, పోలీసు ఉద్యోగాల భర్తీ లేదు. గ్రూప్ 1, గ్రూప్ 2 ఉద్యోగాల నోటిఫికేషన్లు రావడం లేదు. పరిపాలనలోకి వచ్చిన రెండేళ్ల తరవాత 10 వేల ఉద్యోగాలతో క్యాలెండర్ వేశారు... అవి ఇప్పటికి భర్తీ కాలేదు. నిరాశనిస్పృహలతో నిరుద్యోగ యువత ఆందోళన చెందుతున్నారు. అధికారంలోకి వచ్చేందుకు హామీలు ఇచ్చారు. ఇప్పుడు వాటిని నెరవేర్చడం మరచిపోయారు. మాకు ఉద్యోగాలు ఏవి అని కలెక్టరేట్ల దగ్గరకు వెళ్ళి యువత అడిగితే లారీ ఛార్జీలు చేయించి అరెస్టులు చేస్తున్నారు. రాష్ట్రంలో 30 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారు. వాళ్ళకు ఉద్యోగాలు కల్పించేందుకు అవసరమైన యాక్షన్ ప్లాన్ అనేది ఈ ప్రభుత్వం దగ్గర ఉందా? నిరుద్యోగ యువతకు మేలు చేసే విధంగా ఉద్యోగాల నోటిఫికేషన్లు విడుదల కోసం ముఖ్యమంత్రి ఎన్ని సమీక్ష సమావేశాలు నిర్వహించారు... వాటిలో నిర్ణయాలు ఏమిటి? అమలు ఎంత వరకూ వచ్చిందో యువతకు వైసీపీ ప్రభుత్వం సమాధానం చెప్పాలి. మెగా డి.ఎస్సీ ప్రకటన ఎప్పుడు చేస్తారు... 6వేల పోలీసు ఉద్యోగాల భర్తీ ఎప్పుడు జరుగుతుందో తెలియచేయాలి. బిఈడీ చేసి టీచర్ ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నవాళ్ళు.. వివిధ ఉద్యోగాలకు సన్నద్ధం అవుతున్నవాళ్లు నోటిఫికేషన్లు లేకపోవడంతో వయో పరిమితి దాటిపోతోందని ఆందోళనలో ఉన్నారు. యువత ఆందోళన అనేది ఈ ప్రభుత్వానికి అర్థమవుతోందా? అర్థమైనా అర్థం కానట్లు ఉందా అనే సందేహం కలుగుతోంది. ఉద్యోగాలు, ఉపాధి కల్పన అంటే తమవాళ్ళకు సలహాదారు పోస్టులు ఇచ్చుకోవడం, వాటిని పొడిగించడం కాదు అని పాలకులు గుర్తించాలి.

ఇట్లు

పవన్ కళ్యాణ్

(అధ్యక్షులు-జనసేన పార్టీ)

ANDHRA PRADESH
D.NO. 11-1402, Sri Lakshmi Narasimha Colony,
Mangalagiri, Andhra Pradesh - 522503, India

TELANGANA
Plot No. 72, Prashasan Nagar,
Jubilee Hills, Hyderabad, Telangana - 500033, India,
Contact : 91-40-23545990

www.janasenaparty.org contact@janasenaparty.org /janasenaparty

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శనివారం, 12 ఫిబ్రవరి 2022

ముఖ్యమంత్రి వర్యులు జగన్ రెడ్డి ది విచిత్ర ధోరణి... కపట మనస్తత్వం: మీడియా సమావేశంలో నాదెండ్ల

★సమస్యను సృష్టిస్తారు... తానే పరిష్కరిస్తానని ప్రచారం చేసుకొంటారు
★సినీ ప్రముఖుల్ని పిలిచి పబ్లిసిటీ స్టంట్ చేశారు
★సినీ ప్రముఖుల పరిస్థితే ఇలా ఉంటే సామాన్యుడి పరిస్థితి ఏంటి?
★విశాఖ రమ్మని పిలుస్తున్న ముఖ్యమంత్రికి అమరావతి గుర్తుకు రాలేదా?
★సినిమా టిక్కెట్ల కోసం కేటాయించిన సమయాన్ని సమస్యల పరిష్కారం కోసం కేటాయించరా?
★సామాన్యుడి అర్జీకి సీఎం కార్యాలయం స్పందించే పరిస్థితి లేదు.
★ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వందల కోట్లు మాయం చేశారు.
★పవన్ కళ్యాణ్ వ్యక్తిగత లబ్ధి కోసం మాట్లాడే వ్యక్తి కాదు.
★మంగళగిరిలో మీడియా సమావేశంలో జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్

శతఘ్ని న్యూస్: సమస్యను సృష్టించడంలో తానే ప్రధాన కారకుడై, దాన్ని జఠిలం చేసి చివరికి తనను బతిమలాడుకునే పరిస్థితి తీసుకురావడం, దానికో అద్భుతమైన పబ్లిసిటీ స్టంట్లు చేయడం ముఖ్యమంత్రి వర్యులు జగన్ రెడ్డి కే చెల్లిందని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గారిది విచిత్ర ధోరణి, కపట మనస్తత్వం. అని మండిపడ్డారు. ఇలాంటి పరిస్థితులు బాధ కలిగిస్తున్నాయన్నారు. సినీ ప్రముఖుల పరిస్థితే ఇలా ఉంటే సామాన్యుడి పరిస్థితి ఏమిటని జనసేన పార్టీ తరపున ప్రశ్నిస్తున్నామన్నారు. ఉద్యోగుల విషయంలోనూ కించపరచేలా వ్యవహరించారు.. కాబట్టే ఉద్యోగ సంఘాలు రోడ్డు మీదకు వచ్చాయి అన్నారు. సర్వశాఖలు అప్పగించిన ఓ మహాసలహాదారుడు ఆధ్వర్యంలోనూ చర్చలు జరిగాయని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం తరపున మీడియాతో ఆయన మాట్లాడతారు అన్నారు.
సినిమా టిక్కట్ల కోసం కేటాయించిన సమయాన్ని అమరావతి రైతుల కోసం, గోతులమయంగా మారిన రహదారుల కోసం, రోడ్డెక్కిన రైతాంగం కోసం ఎందుకు కేటాయించడం లేదని నిలదీశారు. శుక్రవారం మధ్యాహ్నం మంగళగిరిలోని జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ మనోహర్ మాట్లాడుతూ.. "నిన్న సినీ ప్రముఖుల్ని పిలిపించి ముఖ్యమంత్రి గారు పబ్లిసిటీ ఎక్సర్ సైజ్ చేశారు. మీకు నిజమైన చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలి అనుకుంటే పొరుగు రాష్ట్రాలను చూసి నేర్చుకోవాలి. నిన్నటి రోజున సినీ ప్రముఖుల్ని ముఖ్యమంత్రి నివాసానికి పిలిపించారు. మనది చాలా టాలెంట్ కలిగిన ఇండస్ట్రీ. ఎంతో మంది జీవితాలను ప్రభావితం చేసిన వ్యక్తులు వారు. యువకులు ఒక హీరోని చూసి మన ప్రయాణం ఇలా ఉండాలి అని మారిన పరిస్థితులు ఉన్నాయి. ఈ సందర్భంగా లోపల జరిగిన కొన్ని సంభాషణలు వింటుంటే చాలా బాధ కలుగుతోంది.

★అమరావతి రైతులతోనూ మాట్లాడవచ్చు కదా

టాలెంట్ ఉన్న వ్యక్తుల్ని మీరు పిలిచి విశాఖలో ఏర్పాటు చేసుకుందాం రండి అన్నప్పుడు మీకు అమరావతి గుర్తుకు రాలేదా? అమరావతి సమస్య సమస్య కాదా? పక్కనే ఉన్న రైతుల్ని పిలిపించుకుని రాజధాని సమస్యపై మాట్లాడలేరా? ఇక్కడ చాలా మంది పెద్దలు ఉన్నారు. చాలా మంది త్యాగాలు చేశారు. అటువంటి వ్యక్తుల్ని ఎందుకు ఆహ్వానించలేదు. ఎందుకు సమస్య పరిష్కారం కోసం ప్రయత్నించలేదు. ఇది కేవలం ఈ ముఖ్యమంత్రి పని తీరు. సొంత పబ్లిసిటీ కోసం వ్యవస్థలని దుర్వినియోగం చేస్తూ, అక్కడ ఉన్న పెద్ద మనుషుల్ని లొంగ దీసుకుని, భయపెట్టి సమస్య పరిష్కారం నేనే చేస్తాను. నా దగ్గరకు వచ్చి మీరు పూర్తి స్థాయిలో తగ్గాలి అన్న మెసేజ్ తీసుకువెళ్తున్నారు. ఆయనేదో మహారాజులా.. అంతా ఆయన చేతుల మీదుగా జరిగినట్లు చిత్రిస్తున్నారు. జరుగుతున్న పరిస్థితులు చూస్తే బాధ కలిగిస్తోంది. ఇండస్ట్రీలో డిస్ట్రిబ్యూటర్లు లేరా? ఎగ్జిబిటర్లు లేరా? థియేటర్ యజమానులు లేరా? ఎందుకు మీరు వాళ్లతో కూర్చొని చర్చించలేదు. ఎందుకు క్షేత్ర స్థాయిల్లో జరుగుతున్న మీటింగుల్లో మీరు పాలుపంచుకోలేదు. ముఖ్యమంత్రి గారు కేవలం హీరోలతోనే కూర్చుంటారా? మిగిలిన వాళ్లను కూడా పిలిపించి మాట్లాడరా? ఎందుకు మీరు ఈ పబ్లిసిటీ ఎక్సర్ సైజులు చేస్తున్నారు.

★ముఖ్యమంత్రి ధోరణి యువతను నిరాశపరుస్తోంది

మార్పు కోసం ఎదురు చూస్తున్న యువతను నిరాశ పర్చే ధోరణిని ఈ ప్రభుత్వం అవలంబిస్తోంది. ఇసుక పాలసీ గురించి ముఖ్యమంత్రి మాట్లాడుతున్నారా? విద్య, వైద్యపరమైన సమస్యల గురించి చర్చించారా? అన్నింటికన్నా ప్రధాన సమస్యగా సినిమా టిక్కెట్ల వ్యవహారాన్ని చిత్రించి హడావిడిగా అందర్ని పిలిపించుకుని సమస్య పరిష్కారం నా చేతుల మీదుగా జరగాల్సిందే అంటున్నారు. పరిపాలన అందరికీ సమానంగా జరగాలి. సామాన్యుడు ముఖ్యమంత్రి కార్యాలయానికి వెళ్లి ఆర్జీ ఇస్తే కార్యాలయం ఏ విధంగా స్పందిస్తోంది? ఆరోగ్యశ్రీకి సంబంధించి లక్షల మందికి వైద్య సదుపాయం అందించాల్సిన పరిస్థితుల్లో మీ కార్యాలయం ఎందుకు పని చేయడం లేదు? ముఖ్యమంత్రి సహాయ నిధిలో రూ. వందల కోట్ల స్కామ్ ఎందుకు జరిగింది? బాధ్యులు ఎవరు అని జనసేన ప్రశ్నిస్తోంది.

★అందర్నీ కించపరచడమే ప్రభుత్వ అజెండా

దాదాపు మూడు సంవత్సరాల నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారీ మెజారిటీతో వచ్చిన ప్రభుత్వం ప్రజల పక్షాన, రైతులపక్షాన, సామాన్యుల పక్షాన నిలచి మంచి పాలన అందిస్తారని అంతా ఎదురు చూశారు. అలా జరగలేదు. సమస్య సృష్టించడంలో ముఖ్యమంత్రే ప్రధాన కారకుడు. సమస్యల పరిష్కారం కోసం అనేక మంది సలహాదారుల్ని ఏర్పాటు చేసుకున్నారు. మంత్రుల్ని పెట్టుకున్నారు. అధికారుల్ని తనతో పెట్టుకున్నారు. అంతిమంగా సమస్య పరిష్కరించారు... అందరినీ కించపరిచే విధంగా వ్యవహరించడమే ఈ ప్రభుత్వం విధానం.
ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన సమస్యలు వైసీపీ ప్రభుత్వం సృష్టించడం వల్లే వచ్చాయి. సర్వ శాఖల్నీ కలిగిన ఒక మహా సలహాదారు ఆయన ఆధ్వర్యంలోనే అన్ని చర్చలు జరిగాయి. ప్రభుత్వం అంటే అధికారులు, ఉద్యోగులతో కలసి పని చేసుకోవాలి. క్షేత్ర స్థాయిలో పాలసీలు, ముఖ్యమంత్రి గారి ఆలోచనలు, పరిపాలన అన్నీ కింద స్థాయి వరకు వెళ్లడంలో ఉద్యోగులు భాగస్వాములని మీకు తెలియలేదా? రెండు నెలలుగా వారిని హింసించి, కించపరిచారు.

★రైతు భరోసా కేంద్రాలు పెద్ద స్కామ్

రైతుల విషయంలోనూ ఇదే ధోరణి అవలంభిస్తున్నారు. యూరియా సరఫరా లేక సాగు కోసం రైతులు రోడ్డు మీదకు రావాల్సిన పరిస్థితి ఎందుకొచ్చింది? రైతు భరోసా కేంద్రాలు అనేవి పెద్ద స్కామ్. ఒక దళారీ వ్యవస్థను ఏర్పాటు చేసుకుని దాన్ని అడ్డుపెట్టుకుని ప్రతి గ్రామంలో విత్తనాల సరఫరా నుంచి ధాన్యం కొనుగోళ్ల వరకు ఎక్కడికి వెళ్లనవరం లేదన్న ముఖ్యమంత్రి గారు ఎందుకు యూరియా కోసం రైతులు రోడ్డెక్కి పరిస్థితి తీసుకువచ్చారు. గుండెల మీద చెయ్యేసుకుని నిజాయతీగా చెప్పండి.. యూరియా సరఫరా చేస్తే రైతులు ఎందుకు ఆర్.బి.కె.ల దగ్గర ధర్నాలు చేయాల్సిన పరిస్థితి వచ్చింది? అధికారులతో స్టేట్మెంట్లు ఇప్పించి ఎక్కడా కొరత లేదు అద్భుతంగా ఉందని చెప్పిస్తే అది నిజం అయిపోతుందా? రాష్ట్రంలో మనకి సమస్యలు చాలా ఉన్నాయి.. నిజాయతీగా బాధ్యతగా పనిచేస్తే పరిష్కారం అయ్యేవి. ఈ రోజుకి పోలవరం కోసం ఎదురు చూస్తున్నాం. ఆర్థిక వనరులు సరిగా లేవు. వైసీపీ ప్రభుత్వం కేంద్రంతో బలంగా మాట్లాడి అధికంగా నిధులను ఎందుకు తీసుకురాలేకపోతోంది. దీన్ని కచ్చితంగా ప్రశ్నిస్తున్నాం. ముఖ్యమంత్రి కపట మనస్తత్వం వల్ల రాష్ట్రం తీవ్రంగా నష్టపోతోంది. ఆయ్న మాట్లాడే ఏ అంశంలోనూ నిజాయతీ లేదు. ప్రజల ముందుకు రారు. మూడేళ్లలో ఒక ప్రెస్ మీట్ కూడా ఏర్పాటు చేయలేని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి గారే. ఎందుకు పరిపాలన చేయలేకపోతున్నారంటి ఆయన ధోరణి కారణం.



★అందరికీ ఉపాధి బాగుండాలన్నదే పవన్ కళ్యాణ్ ఆలోచన

టిడ్కో గృహాల గురించి, లే అవుట్లు చేసిన జగనన్న కాలనీలను పరిశీలించేందుకు త్వరలో క్షేత్ర స్థాయిలో పర్యటించబోతున్నాం, ఒక ఉద్యమ స్ఫూర్తితో ప్రజలకు మేలు జరిగేలా సామాన్యుడికి అంద టులో ఉండే విధంగా జనసేన పార్టీ, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ముందుకు తీసుకువెళ్తుంది.
పవన్ కళ్యాణ్ కోట్లు పదులుకోవడానికి కూడా వెనుకాడని మనిషి సమస్యను దృష్టిలో పెట్టుకుని ఇండస్ట్రీ కోసం అందరికీ ఉపాది బాగుండాలన్న పెద్ద మనసుతోనే ఆయన మాట్లాడారు. వ్యక్తిగత లబ్ధి కోసం ఏ రోజు ఆయన మాట్లాడరు. రాష్ట్ర ప్రజల కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం మాత్రమే ఆయన నిలబడతారు" అన్నారు. ఈ మీడియా సమావేశంలో ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, కార్యక్రమాల నిర్వహణ విభాగం చైర్మన్ కళ్యాణం శివశ్రీనివాస్, చేనేత వికాస విభాగం చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస్, గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి, విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్, రాష్ట్ర కార్యదర్శులు నయూబ్ కమాల్, అమ్మిశెట్టి వాసు, బేతపూడి విజయ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 12 ఫిబ్రవరి 2022



ఆంధ్రప్రదేశ్లో పోలీసుల మనోభావాలు కాపాడాలి

శతఘ్ని న్యూస్: రాష్ట్రంలో ఈరోజు సామాన్య వ్యక్తి దగ్గర నుండి ఖరీదైన వ్యక్తులు వరకు సమాజంలో రక్షణ కల్పిస్తున్న వ్యవస్థ పోలీస్ వ్యవస్థ అలాంటి పోలీసు వ్యవస్థలో పనిచేస్తున్న పోలీసుల పైన మంత్రి అప్పలరాజు మాట్లాడిన మాటలు, బట్టలుఊడదీసికొడతానాకొడకా అనే అసభ్య పదజాలంతో తిట్టడం చాలా బాధాకరమైన సంఘటన, జరిగిన సంఘటనను జనసేన పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది, ప్రజాప్రతినిధుల కోసం, ప్రజల కోసం నిత్యం పనిచేస్తున్న వ్యవస్థ పోలీసు వ్యవస్థ అలాంటి పోలీసు వ్యవస్థను పటిష్టం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు జగన్మోహన్ రెడ్డి ని, రాష్ట్ర డిజిపి ని కోరుకుంటూ మంత్రి అప్పలరాజు పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తూ శుక్రవారం గుంటూరు తూర్పు నియోజకవర్గం జనసేన పార్టీ తరుపున పాత గుంటూరు పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ వో కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దార్ల మహేష్, గాదె లక్ష్మణ్ రావు, నాదెండ్ల రాము, మిద్దె నాగరాజు, లేల వెంకటేశ్వరరావు, పసుపులేటి నాని, జెట్టి వెంకటేశ్వరరావు చెవిటి గంటి జయ, గుంటూరు తూర్పు నియోజకవర్గం చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

తణుకు మండలం వీఆర్వోల దీక్షకు మద్దతు తెలిపిన జనసేన

శతఘ్ని న్యూస్: తణుకు, ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవిన్యూ సహాయకుల సంఘం రాష్ట్ర కమిటీ సూచనల మేరకు తణుకు మండలం వీఆర్వో లు మారుకొండ బలరాం, కట్టుంగ పోసియ్య వీఆర్వో ల నేతృత్వంలో జరుగుతున్న నిరాహార దీక్ష శిబిరాన్ని శుక్రవారం జనసేన పార్టీ తణుకు నియోజకవర్గం నాయకులు అనుకుల రమేష్ సందర్శించి వారికి జనసేన పార్టీ పూర్తి మద్దతునిస్తుందని తెలియజేశారు. ఈ సందర్భంగా అనుకుల రమేష్ మాట్లాడుతూ వీఆర్వో ల న్యాయమైన డిమాండ్ రీత్యా పెరిగిన ధరలు దృష్టి లో పెట్టుకుని కనీస వేతనం 21000 రూపాయలు అందజేయాలని, అలాగే ఇచ్చిన డీఏ రికవరీ ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలని, డిఏతో కూడిన వేతనాలు అందించాలని, నామినీలుగా పనిచేస్తున్న వారందరినీ విఆర్ఏలుగా నియమించాలని, అర్హులందరికీ ప్రమోషన్లు ఇవ్వాలని కోరారు, అదేవిధంగా విఆర్వోల న్యాయమైన కోరికలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళకుండా వారి యొక్క ధీక్షలను భగ్నం చేసే దిశగా తహశీల్దార్ వారిని విధులకు రావాలని భయపెట్టడం సరికాదని రమేష్ అన్నారు. ప్రభుత్వ పథకాల అమలుకోసం అనుక్షణం కష్టపడే వీఆర్వో లకు తణుకు నియోజకవర్గం జనసేన పార్టీ తమ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కానూరి మాధవరాయుడు, సుందర వెంకట్రావు, రుద్ర సతీష్ తదితరులు పాల్గొన్నారు.

బైక్ యాక్సిడెంట్ లో తీవ్రంగా గాయపడ్డ జనసేన కార్యకర్తని పరామర్శించిన గిద్దలూరు జనసేన ఇంచార్జి

శతఘ్ని న్యూస్: గిద్దలూరు పట్టణంలో బైక్ యాక్సిడెంట్ లో తీవ్రంగా గాయపడ్డ సుధాకర్ అనే జనసేన కార్యకర్తని పరామర్శించిన గిద్దలూరు నియోజకవర్గ జనసేన ఇంచార్జి బెల్లంకొండ సాయిబాబు, మండల అధ్యక్షుడు పగడాల సాయి ఈశ్వర్ మరియు జనసేన నాయకులు.

మీతో మీ కార్పొరేటర్ ఐదవ రోజు

శతఘ్ని న్యూస్: విశాఖ, అధినేత పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో గురువారం మీతో మీ కార్పొరేటర్ సమస్యలపై కలసి పోరాడదాం అనే కార్యక్రమంలో భాగంగా ఐదవ రోజు అస్సాం గార్డెన్స్ 33వ వార్డు ప్రాంతంలో ప్రతి ఇంటింటికి వెళ్లి వారి యొక్క సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం దక్షిణ నియోజకవర్గం నాయకులు గోపికృష్ణ(జికె) పర్యవేక్షణలో నిర్వహించబడింది, నాతో పాటు జనసైనికులు, వీరమహిళలు వచ్చి పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు వారందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామని దక్షిణ నియోజకవర్గం జివిఎంసి ఫ్లోర్ లీడర్ జనసేన పార్టీ 33వ వార్డ్ కార్పొరేటర్ భీశెట్టి వసంతలక్ష్మి అన్నారు.

జనసేన 69వ రోజు జనంకోసం జనసేన కార్యక్రమంలో పాల్గొనున్న నాదెండ్ల మనోహర్

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ వారి ఆదేశాల ప్రకారం జిల్లా జనసేన పార్టీ కార్యక్రమాల నిర్వహణ సభ్యులు కరణం సుబ్రహ్మణ్యం, షేక్ జమల్ అలీ లు జగ్గంపేట జనసేన పార్టీ ఇన్చార్జి పాఠంశెట్టి సూర్యచంద్ర ని కలిసి జరగబోయే కార్యక్రమం గురించి, కార్యక్రమం జరిగే రూట్ మ్యాప్ ను పరిశీలించి బాధితులను పరామర్శించడం జరిగింది. శనివారం జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్, జనసేన పార్టీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ మరియు జిల్లా, రాష్ట్ర జనసేన నాయకులు గోకవరం మండలం వీరలంకపల్లి చేరుకుంటారు. అక్కడ నుండి ఘనంగా స్వాగతం పలుకుతూ బైక్ ర్యాలీగా బయలుదేరి పెంటపల్లి మీదుగా రంపయర్రంపాలెం గ్రామంలో జనం కోసం జనసేన 69వ రోజు కార్యక్రమంలో పాల్గొంటారు. అక్కడి నుండి తిరుమలాయపాలెం చేరుకొని రోడ్డు ప్రమాదంలో మరణించిన మన జనసైనికుడు సారిపిరెడ్డి అంజి కుటుంబానికి 5 లక్షల రూపాయలు జనసేన ఇన్సూరెన్స్ చెక్కు అందజేసి, అనంతరం మల్లిసాల గ్రామంలో దళితవాడలో అగ్నిప్రమాదంలో కాలిపోయిన మూడు ఇండ్లను పరిశీలించి వారిని పరామర్శించి మూడు కుటుంబాలకు భర్తలు చనిపోవడం వల్ల వారి పిల్లలతో రోడ్డున పడ్డారు కావున జనసైనికుల ఆర్థిక సహకారంతో నిర్మించబోయే మూడు ఇళ్లకు కొబ్బరికాయ కొట్టటం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క జనసైనికులు పాల్గొనవలసిందిగా నాయకులు కోరడం జరిగింది.

SRI TV

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 12 ఫిబ్రవరి 2022



సీఎం పై మండిపడ్డ తిరుపతి జనసేన ఇంచార్జ్ కిరణ్ రాయల్..!

శతఘ్ని న్యూస్: ముఖ్యమంత్రి హోదాలో ఉండి కూడా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు జనసేన పార్టీ తిరుపతి ఇంచార్జ్ కిరణ్ రాయల్. ఓట్లు వేసి గెలిపించిన, అమాయక ప్రజలతో జిత్తులమారి జిమ్మిక్కుల రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు. వైకాపా నాయకులు, జనసేన పై చేసిన విమర్శలకు కౌంటర్ గా ప్రతి విమర్శల్ని సంధించారాయన. తిరుపతి ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో కిరణ్ రాయల్ తో పాటు జనసేన నేతలు రాజారెడ్డి, రాజేష్ యాదవ్, బాబ్జి, హేమ కుమార్, సుమన్ బాబు, మునస్వామి, కీర్తన, అమృత, అరుణ తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పీఆర్సీ అంశాన్ని సీఎం జగనే లేవనెత్తుతాడు...మళ్లీ ఆయనే పరిష్కరిస్తున్నట్లు మన్ననలు పొందేలా వ్యూహం రచిస్తాడని విమర్శల బాణాలు సంధించారు. ప్రపంచంలోనే సరికొత్త పనికిమాలిన రాజకీయాలకు తెరలేపింది జగనే అని కిరణ్ రాయల్ అన్నారు. కరోనా కష్టాల్లో ఉన్న సినీ పరిశ్రమను ఆదుకునేందుకు సీఎం జగన్ తో మాట్లాడడానికి తమ మెగాస్టార్ చిరంజీవి వచ్చారే తప్ప, మంచు విష్ణు అన్నట్లు... మా చిరంజీవి స్వప్రయోజనాల కోసం పోలేదని స్పష్టం చేశారు కిరణ్ రాయల్. తిరుపతి ఎంపీ... రాయలసీమ ఎంపీగా వ్యవహరిస్తున్నారని, ఓట్లు వేసి గెలిపించిన తిరుపతి పార్లమెంటు పరిధిలోని ప్రజలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నడిగుడి రైల్వే ప్రాజెక్టుని గాలికి వదిలేశారని ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలని కిరణ్ రాయల్ హితవుపలికారు. వైసీపీ నేత సజ్జల... చంద్రబాబు దత్తపుత్రుడిగా జనసేన చీఫ్ పవన్ ను విమర్శించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పార్టీ వ్యవస్థాపకులు రాష్ట్ర ప్రజల దత్తపుత్రుడని కొనియాడారు కిరణ్ రాయల్. వైకాపా జెండా పట్టుకుంటే... మెంటల్ స్టార్ ని కూడా మెగాస్టార్ తో సమానంగా సీఎం జగన్ తన పక్కన కూర్చోపెట్టుకుంటారని దుయ్యబట్టారు. ఒక్క ఛాన్స్ ఇవ్వండి అని సీఎం అయిన జగన్.. ముఖ్యమంత్రిగా పీఠం ఎక్కిన తర్వాత ప్రజలను దోచుకుంటున్నారని విమర్శించారు. జగన్ ప్రభుత్వ పాలన పై జనం భయం, ఆందోళనతో ఉన్నారని... తదుపరి సీఎం గా మా అధ్యక్షుడు పవన్ నే ప్రత్యమ్నాయం గా చూస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో జిల్లాలను విడదీసి... జిల్లాల వారీగా చిచ్చు పెడుతూ ముఖ్యమంత్రి జగన్నాటకం ఆడుతున్నారని కిరణ్ రాయల్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

సామ్మొకరిది, సోకు ఇంకొకరిది అన్న చందంగా వైస్సార్సీపీ పాలన

★పిఆర్సీ నెపంతో ఉద్యోగులను బాధపెట్టారు
★రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకనే రైల్వే ప్రాజెక్టులు సగంలో ఆగిపోయాయి
★మంత్రి సిదిరి అప్పల రాజు పోలీసులకు క్షమాపణ చెప్పాలి
★వైస్సార్సీపీ చేస్తున్న ఆగడాలకు ఎండగడుతూ చెక్ పెడతాం
★గానగంధర్వుడు ఘంటసాలకు ఘననివాళులు

శతఘ్ని న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ పాలన, సంబంధిత మంత్రుల పనితీరు చూస్తుంటే వైస్సార్సీపీ ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రజలు బుద్ధిచెప్పే రోజులు ఎంతోదూరం లేదని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, విజయనగరం అసెంబ్లీ ఇంచార్జ్ పాలవలస యశస్వి అన్నారు. శుక్రవారం ఉదయం జనసేన పార్టీ కార్యాలయంలో ఆమె విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా గానగంధర్వుడు ఘంటసాల వారి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో పాలన అస్తవ్యస్తంగా ఉందని, రాష్ట్రాన్ని సంక్షేమం దిశగా కాకుండా దివాళా తీసిన రాష్ట్రంగా తీర్చిద్దేందుకు వైస్సార్సీపీ ప్రభుత్వం కంకణం కట్టుకుందని ప్రభుత్వ పాలన తీరుపై యశస్వి మండిపడ్డారు. ఈమధ్య కాలంలో ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పిఆర్సీపై తుంగలో తొక్కి ఉద్యోగస్తులకు మొండిచేయి చూపారు. ప్రభుత్వ ఉద్యోగుల సంఘాల నాయకులను మబ్బిపెట్టి, మసిపూసి మారేడుకాయ అన్న చందంగాచేసి కొందరి ఉద్యోగస్తులను, ఉపాధ్యాయులను ఇబ్బందులు పెడుతూ,రాష్ట్ర మంత్రుల జోక్యం చేసుకొని, ఇస్తామన్న హామీను పక్కన పెట్టి అభద్రతా భావం కలిగేలా చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకనే రైల్వే ప్రాజెక్టులు పూర్తికావడం లేదని, అందుకే కోటిపల్లి-నరసాపురం రైల్వే లైన్ సగంలో ఆగిపోయిందని, కేంద్రప్రభుత్వంతో కలిసి చేసిన అన్నిప్రాజెక్టులు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన వాటా ఇరువైఐదు శాతం పెట్టకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం రైల్వే ప్రాజెక్టులు నీరుగార్చేలా చేస్తుందని ఆరోపించారు.

రాష్ట్ర పాలన ఇలాంటి క్లిష్టమైన పరిస్థితుల్లో ఉంటే ఓవైపు గౌరవ మంత్రివర్యులు సిదిరి అప్పలరాజు పోలీసుఅధికారిపై, ఒక రౌడీలా, గూండాలా పలుకలేని పదజాలంతో అవమానించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఖచ్చితంగా పోలీసులకు క్షమాపణ చెప్పాలని, లేదంటే మంత్రిపై వ్యక్తిగతంగా కేసుపెడతామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఆగడాలకు ఖచ్చితంగా జనసేన చెక్ పెడుతుందని, ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వానికి తెలిసేలా ఎండగడుతూ ప్రతీ నియోజకవర్గం, అన్ని జిల్లాల్లో జనసేన జనాల్లోకి తీసుకెళ్లటమే కాకుండా ఇలా ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రజల్లో చైతన్యం తెస్తామని అన్నారు. ఈ సమావేశంలో అమెతోపాటు జనసేన వీరమహిళ మాతా గాయత్రీ, జనసేన పార్టీ సీనియర్ నాయకులు,జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు త్యాడ రామకృష్ణారావు(బాలు), లాలిశెట్టి రవితేజ, యర్నాగుల చక్రవర్తి, కార్పొరేట్ అభ్యర్థులు లోపింటి కళ్యాణ్, దాసరి యోగేష్, మిడతాన రవికుమార్, తాతపూడి రామకృష్ణ పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 12 ఫిబ్రవరి 2022



పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించండి

★ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు సూరాయిపాళెం పవన్ కుమార్

శతఘ్ని న్యూస్: సంగం మండలం జెండా దిబ్బ గ్రామంలోని ఉన్నత పాఠశాలను జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సూరాయిపాళెం పవన్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. వారంతరపు మెను సక్రమంగా అమలు చేస్తున్నారా లేదా అనే విషయాన్ని విద్యార్థులనుంచి అడిగి తెలుసుకున్నారు. ఎక్కువ మంది విద్యార్థులు మధ్యాహ్న భోజన తీసుకోకపోవడానికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఆహార నాణ్యత స్టోర్ రూములో సరుకులు, కూరగాయలు, గుడ్లు నాణ్యత పరిశీలించారు. తానే స్వయంగా విద్యార్థులతో కలిసి మధ్యాహ్న బోజనాన్ని రుచించారు. అనంతరం ఉపాధ్యాయులకు విద్యార్థుల పట్ల పలు సూచనలు సలహాలు తెలియజేసారు.

వీరవిల్లిలో శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారిని దర్శించుకున్నమాడుగుల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు గుమ్మడి శ్రీరామ్ దంపతులు

శతఘ్ని న్యూస్: మాడుగుల నియోజకవర్గం, మాడుగుల మండలం, వీరవిల్లి అగ్రహారం గ్రామంలో శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మాడుగుల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు గుమ్మడి శ్రీరామ్ వారి సతీమణి శ్రీమతి గుమ్మడి రేవతి లు ఇద్దరు లక్ష్మీనారాయణ స్వామి వారి దర్శించుకుని వేదపండితుల ఆశీర్వచనం పొందారు. ఈ సందర్భంగా స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ... ఆధ్యాత్మిక చింతన ద్వారా మనిషిలో ఉన్న రాగద్వేషాలు పోయి మనస్సు ఎంతో ప్రశాంతతో సంపూర్ణంగా హాయిగా దైవానుగ్రహంతో సుఖ సంతోషాలు పొంది దైవం మానుష్య రూపేన అని మన పెద్దలు చెప్పినట్లు నలుగురికి సేవ చేసే గుణం కూడా అలవడుతుంది అని అన్నారు. అనంతరం ఆయన సతీమణి శ్రీమతి గుమ్మడి రేవతి గారు మాట్లాడుతూ యావత్ ప్రపంచంలో ఉన్న నా తోటి ఆడపడుచులు అక్క చెల్లెమ్మలు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలతో ఉండాలని అంతేకాకుండా 2024 లో జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రిగా చూడాలని చాలా బలంగా శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారిని కోరుకున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

శివాలయ ధ్వజస్తంభం ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న బండారు

★మోదుకూరు గ్రామంలో వైభవంగా నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠ – శ్రీ పార్వతి సమేత సోమేశ్వర స్వామిని దర్శించుకున్న బండారు

శతఘ్ని న్యూస్: ఆలమూరు మండలంలోని, మోదుకూరు గ్రామం నందు శుక్రవారం శ్రీ పార్వతి సమేత సోమేశ్వర స్వామి వారి ఆలయమునందు నూతనంగా ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం అత్యంత వైభవంగా గ్రామస్తులు, పలువురు పెద్దలు జరిపించినారు. ఈ కార్యక్రమమునకు పలు పార్టీలకు చెందిన ప్రముఖ నాయకులు హాజరైనారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొత్తపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి బండారు శ్రీనివాస్, శ్రీ పార్వతీ సమేత సోమేశ్వర స్వామి వారిని, దర్శించుకుని, తీర్థ ప్రసాదములు స్వీకరించి, వేదపండితుల ఆశీర్వాదాలు పొంది ఉన్నారు. ఈ ఆలయ నిర్మాణం గత కొద్ది రోజుల కిందట పునర్నిర్మించిన కారణంగా, ఈ ఆలయ ప్రాంగణంలో నూతనంగా ధ్వజస్తంభం ప్రతిష్ట నిర్మాణమును, మామిడికుదురు మండలానికి చెందిన బ్రహ్మశ్రీ పూజ్యం సుబ్రహ్మణ్య శర్మ, జగన్నాథ శర్మ ఆశీస్సులతో పూజ్యం విశ్వనాథ శర్మ సారథ్యంలో వైభవంగా శుక్రవారం వేదపండితులు, వేద మంత్రోచ్ఛారణల మధ్య, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు గ్రామంలో ఉన్న ప్రజలు, మహిళలు పూజాది కార్యక్రమాలు నిర్వహించి, వేద పండితులు వేద మంత్రాలతో, బాజాభజంత్రీలతో గ్రామమంతా అన్ని వీధులు కిక్కిరిసిపోయి, శివ నామస్మరణతో మార్మోగినది. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారి ఆశీస్సులు పలువురు ప్రజలు, నాయకులు పొంది ఉన్నారు. గత మూడు రోజుల నుంచి ఆలయ ప్రాంగణంలో శివనామస్మరణతో, భక్తి శ్రద్ధలతో గ్రామస్తులు అత్యంత వైభవంగా ఈ కార్యక్రమం నిర్వహించినారు, ప్రతి ఒక్కరికి వాటర్ ప్యాకెట్లను సప్లై చేసి, శుక్రవారం భారీ ఎత్తున 10 వేల మందికి, అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బండారు శ్రీనివాస్, వెంట, తులా రాజు, కె, చంటి,గారపాటి త్రిమూర్తులు, సలాది జయప్రకాష్ నారాయణ (జెపి) ఆలమూరు మండల జనసేన అధ్యక్షుడు సూరపు రెడ్డి సత్య, జనసైనికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రామచంద్రపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఆరంకోటి అచ్యుతానంద్

శతఘ్ని న్యూస్: తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యకమాల నిర్వాహణ కమిటీకి నియమితులైన ఆరంకోటి అచ్యుతానంద్, నేల శివ గురువారం రాత్రి రామచంద్రపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 12 ఫిబ్రవరి 2022



మదనపల్లె జిల్లా కేంద్రంగా ప్రకటించాలి

శతఘ్ని న్యూస్: మదనపల్లె జిల్లా కేంద్రంగా ప్రకటించాలని మదనపల్లె జిల్లా సాధన జెఏసి అఖిల పార్టీల మద్దతుతో మరియు మదనపల్లె జామియా మసీదు పెద్దలు మైనారిటీ నాయకులు మరియు మైనారిటీ ప్రజాలు పెద్ద ఎత్తున ప్రభుత్వానికి పెద్ద ఎత్తున నిరసనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జనసెన పార్టీ తరపున జనసేన చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత, మదనపల్లి నాయకులు రాందాస్, నరేష్, రమణ, సనావుల్ల, రంజిత్ ఇంకా పెద్ద ఎత్తున మదనపల్లి నియోజకవర్గం ప్రజలు మదనపల్లె జిల్లా చెయ్యలని అన్ని పార్టీలు నినాదాలు జామియా మసీదు బెంగళూర్ బస్టాండ్ దగ్గర జరిగినది.

"జనంలోకి జనసేన-జనంకోసం జనసేన" నాల్గవ రోజు

శతఘ్ని న్యూస్: తణుకు, 4వ రోజు తణుకు నియోజకవర్గం పైడిపర్రు 32వార్డు నందు జనసేన పార్టీ సిద్ధాంతాలు, జనసేన పార్టీ లక్ష్యాలు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా తణుకు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ విడివాడ రామచంద్రరావు జనంలోకి జనసేన-జనంకోసం జనసేన అనే కార్యక్రమంలో భాగంగా పైడిపర్రు పరిధి లోగల ప్రజలు జనం మధ్య పందుల గురించి, డ్రైనేజీ శుభ్రత గురించి మరియు దోమల బెడద ఎక్కువుగా వున్నాయని సమస్యలను రామచంద్రరావు గారికి విన్నవిన్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ లీగల్ సెల్ సభ్యులు, పైడిపర్రు జనసేన నాయకులు మరియు తణుకు టౌన్, తణుకు, ఇరగవరం, అత్తిలి మండల అధ్యక్షులు, టౌన్ యూత్ అధ్యక్షులు మరియు జనసేన వీరమహిళలు కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది.

జనసేన రాజగోపాల్ ని పరామర్శించిన రాయచోటి జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: కడప జిల్లా, సుండుపల్లి మండల జనసేన నాయకుడు రాజగోపాల్ కుడి కాలు మోకాళ్ల దగ్గర సర్జరీ జరిగి అల్లా, దేవుడు, జీసస్ దయ వల్ల రికవర్ అవుతున్నారు. ఈ సందర్భంగా జనసేన రాజ గోపాల్ ని కలిసి వారి ఆరోగ్యం ప్రస్తుతం ఎలా ఉంది అని అడిగి తెలుసుకొని మనం అంతా జనసేన కుటుంబం అని ఒక్కరికీ ఒక్కరూ తోడుగా నీడగా ఉంటామని రాజగోపాల్ కి భరోసా కల్పించి పరామర్శించిన రాయచోటి నియోజకవర్గం జనసేన నాయకులు పఠాన్ మహమ్మద్ అలీ, కిరణ్ కుమార్, నాగేంద్ర, బిజేవైఎం నాయకులు శివ శంకర్.

భాషా వాలంటీర్ల పట్ల ఇంత దుర్మార్గంగా ప్రవర్తిస్తారా?

★లాఠీచార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం: జనసేనపార్టీ అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మాదాల శ్రీరాములు

శతఘ్ని న్యూస్: సుమారుగా మూడు నాలుగు నెలలుగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న భాషా వాలంటీర్ల పట్ల ఇంత కర్కశంగా ప్రవర్తిస్తారా? అని జనసేన అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మాదాల శ్రీరాములు ,అల్లంగి రామకృష్ణ, బిమిడి మత్యరాజు మండిపడ్డారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న భాషా వాలంటీర్లపై లాఠీచార్జ్ చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. నిరసన కారులతో చర్చలు జరిపి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాల్సింది పోయి ఇలా కర్కశంగా, దుర్మార్గంగా లాఠీ చార్జ్ చేయడాన్ని జనసేన తీవ్రంగా భావిస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పక్క రాష్ట్రాల వారు వారి భాషలను రక్షించుకునేందుకు తీవ్ర స్థాయిలో ఉద్యమాలు చేస్తుంటే ఇక్కడ పాలకులకు మాతృభాషను గౌరవించాలన్న కనీస ఇంగిత జ్ఞానం కూడా లేకపోవడం శోచనీయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మన మాతృభాష బోధకులు లేకుంటే తల్లి భాష ఎలా అభివృద్ధి చెందుతుందన్న స్పృహ కూడా లేదంటే ఈ పాలకులను ఏమనుకోవాలని ఆయన ప్రశ్నించారు. ఎంతసేపు స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలకు వారి స్వార్థ ప్రయోజనాలే తప్ప ప్రజా సమస్యలు పట్టవని ఆయన విమర్శించారు. ఎమ్మెల్యే ఇంటికి, ఎంపీ క్యాంప్ ఆఫీస్‌కి కూతవేటు దూరంలోనే భాషా వలంటీర్లు నిరసనలు తెలుపుతున్నా మీకు మనసు కరగలేదా? వాలంటీర్లు కొత్తగా జాబ్‌లు అడగడం లేదని, పాత వాటినే రెన్యూవల్ చేయమని అడుతున్నారని వారు కోరింది గొంతమ్మ కోరికలు కావన్నవిషయాన్ని ఈ పాలకు గుర్తుంచుకోవాలని ఆయన అన్నారు. భాషా వలంటీర్లను రెన్యూవల్ చేయకపోతే వీళ్లు ఉపాధి కోల్పోయే అవకాశం ఉందని, మన్యంలో మాతృభాషలు ప్రమాదంలో కూడా పడిపోతాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి గారు ఎన్నికల సమయంలో ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని నిరుద్యోగ సమస్యను లేకుండా చేస్తామని ఎక్కబడితే అక్కడ చెప్పిన వ్యక్తి ప్రస్తుతం దాని ఊసే ఎత్తలేదని ఆయన విమర్శించారు. జాబ్ క్యాలెండర్ ఏటా విడుదల చేస్తే ఇలా నిరుద్యోగులు రోడ్లపైకి వచ్చే అవకాశం ఉండదని ఆయన అన్నారు. ప్రతి సంవత్సరం డీఎస్సీ తీస్తామని చెప్పిన జగన్‌రెడ్డి దాని గురించే ఈరోజు మాట్లాడకపోవడం వల్ల నిరుద్యోగ యువత ఈరోజు ఇలా తమ నిరసనను తెలుపుతుంటే లాఠీ చార్జ్‌లు చేయడం ఎంతవరకూ సమంజసమని ఆయన ప్రశ్నించారు. భాషా వాలంటీర్లను వెంటనే చర్చలకు పిలిచి వారి ఉద్యోగాల రెన్యువల్ కు ప్రభుత్వం సహకరించాలని జనసేనపార్టీ నాయకులు శ్రీరాములు, రామకృష్ణ మత్యరాజు డిమాండ్ చేశారు.

నూజివీడు మునిసిపల్ ఏఈ కి వినతిపత్రం ఇచ్చిన జనసేన

:★జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఎం.ఆర్.అప్పారావు కాలనీలో పగిలిన వాటర్ పైప్ లైన్ వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరుతూ మునిసిపల్ ఏఈ కి వినతిపత్రం రెండు రోజుల్లో సమస్య పరిష్కారం చేస్తామని ఆఏ హామీ..

శతఘ్ని న్యూస్ నూజివీడు, టౌన్లోని ఒకటవ వార్డ్ ఎం.ఆర్.అప్పారావు కాలనీలో పగిలిన వాటర్ పైప్ లైన్ వెంటనే మరమ్మతులు చేపట్టాలనీ నూజివీడు టౌన్ జనసేనపార్టీ నాయకులు ముత్యాల .కామేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయం ఒకటవ వార్డ్ స్థానికులు మరియు టౌన్ జన సైనికులతో కలిసి సెంటున్నర ఒకటో రోడ్డు వద్ద పైప్ లైన్ పగిలి వాటర్ పోతు ప్రజలు ఇబ్బంది పెడుతున్న సమస్య పై నూజివీడు టౌన్లోని ఒకటవ వార్డ్ ఎం.ఆర్.అప్పారావు కాలనీలో పగిలిన వాటర్ పైప్ లైన్ వెంటనే మరమ్మతులు చేపట్టాలనీ నూజీవీడు జనసేన నాయకులు మరియు జనసైనికులు మునిసిపల్ కమిషనర్ కార్యాలయంలో కాలనీ వాసి మరియు సమస్య బాధితులలో ఒక్కరైన దిలీప్ చేత సమస్యను వివరించారు. మునిసిపల్ ఏఈ ని కలవగా రెండు రోజులో సమస్యను పరస్కిస్తాము అని హామీ ఇచ్చినారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ... 4 నెలలు గా కాలనీకి వచ్చే కృష్ణ వాటర్ పైప్ లైన్ పగిలి నీరు పోతుంటే స్థానిక కౌన్సిలర్, నూజివీడు మునిసిపల్ సిబ్బంది పట్టించుకోకుండా ఉండటం బాధాకరమన్నారు. స్థానిక ప్రజలు సమస్యను మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకు వెళితే ప్రజలు తలో 500 వేసుకొని పైప్ లైన్ మరమ్మతులు చేయించుకోవాలని ఉచిత సలహా ఇవ్వటం బాధ్యత రాహిత్య నిదర్శనమన్నారు. ప్రజలు నాలుగు నెలలుగా బురదమయం అయిన ఆ రోడ్లో నడవలేక ఇబ్బందులు పడుతున్న ప్రజాప్రతినిధి, అధికారులు, సిబ్బంది పట్టించుకోకపోవడం పేదలు నివసించే ప్రాంతాలపై మీకున్న పక్షపాత వైఖరి తెలియజేస్తున్నారు. వెంటనే పైప్ లైన్ మరమ్మతులు చేయించి సమస్య పరిష్కరించకుంటే మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నూజీవీడు జనసేన నాయకులు ముత్యాల కామేష్, మమ్మల్నేని సునీల్ కుమార్, ఏనుగుల చక్రి, యూ స్మార్ట్ ఉమా, చేన్నా మరియు ఎం.ఆర్.అప్పారావు కాలనీ జనసేన నాయకులు శ్రీకాంత్, గిరి, దినేష్, సాయి, మణికంఠ, అలీ భాష, మహేష్, వెంకటేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 12 ఫిబ్రవరి 2022

కాలక్షేపానికే మంత్రి హరీష్ రావు ఎంజీఎం పర్యటన: బైరి వంశీ కృష్ణ

శతఘ్ని న్యూస్: రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి పర్యటన నెలకోసారి కాలక్షేపానికి అత్తారింటికి అల్లుడు ఒచ్చినట్టు ఉందని జనసేన పార్టి గ్రేటర్ వరంగల్ అధ్యక్షులు బైరి వంశీ కృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తర తెలంగాణలో ఉస్మానియా, గాంధీ ఆసుపత్రుల తరువాత అతి పెద్ద ఆసుపత్రి అయిన ఎంజీఎంలో అనేక సమస్యలు నెలకొన్నాయి. వాటిగురించి మాట్లాడకుండా కేవలం ముఖ్యమంత్రి కేసీఆర్ భజన తప్ప ఒక్క సమస్య గురించి మాట్లాడలేదు, పేరుకే పెద్ద ఆసుపత్రి సేవలు మాత్రం అంతంతమాత్రమే కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం కోసం లక్షలు వెచ్చించే స్థోమత లేక వరంగల్ చుట్టుపక్కల ఉన్న దాదాపు 8 జిల్లాల నుంచి ఎంతో ఆశతో పెద్ద ఎత్తున ఎంజీఎం ఆసుపత్రికి వస్తుంటారు, అయితే వివిధ విభాగాల్లో పూర్తిస్థాయిలో వైద్యులు లేకపోవడంతో రోగులు వెనుతిరిగి హైదరాబాద్ వెళ్తున్న సందర్భాలున్నాయి అని పేర్కొన్నారు.

జనసేన నాయకుల ఆధ్వర్యంలో పాకాల మండల కమిటీ ఎంపిక ప్రక్రియ

శతఘ్ని న్యూస్: చిత్తూరు, జిల్లా అధ్యక్షులు డా.పసుపులేటి హరిప్రసాద్ ఆదేశాల మేరకు రాష్ట్ర కార్యదర్శి సుభాషిణి, జిల్లా కార్యదర్శులు దేవర మనోహర్, ఎం.నాసీర్ పర్యవేక్షణలో మండల అధ్యక్షులు గురునాథ్ తలారి సమక్షంలో చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండల కమిటీ ఎంపిక ప్రక్రియ జరిగినది.ఇందులో భాగంగా మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రతి ఒక్క జనసైనికుడు పవన్ కళ్యాణ్ ఆశయాలు, జనసేన పార్టీ సిద్ధాంతలను ప్రతి గడపకు తీసుకెళ్లాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజవర్గ నాయకులు, మండల నాయకులు మరియు జనసైనికులు పాల్గొనటం జరిగింది.

గేదెల షణ్ముఖ-కుమారి ల వివాహ వేడుకలో ఆమదాలవలస మరియు టెక్కలి జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: పాతపట్నం జనసేన పార్టీ ఇంచార్జి గేదెల చైతన్య తమ్ముడు గేదెల షణ్ముఖ-కుమారి ల వివాహ వేడుకలో ఆమదాలవలస నియోజకవర్గములోగల తులగాం గ్రామంలో పాల్గొన్న జిల్లా జనసేనపార్టీ నాయకులు మరియు టెక్కలి జనసేనపార్టీ నాయకులు పేడాడ రామ్మోహన్ రావు, కూరకుల యాదవ్ మెట్ట అవినాష్, పసుపురెడ్డి సోమేశ్వరరావు, రాయి సునీల్, మురళి కోటిపల్లి గిరి తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టి మెంబర్ పెళ్లికి హాజరైన పితాని బాలకృష్ణ

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ పిఏసి సభ్యులు ముమ్మిడివరం ఇంచార్జ్ పితాని బాలకృష్ణ క్రాప గ్రామపంచాయతీ ఒకటవ వార్డు జనసేన పార్టీ మెంబర్ బొబ్బిలి కన్వే స్వర స్వామి వివాహ వేడుకల్లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యమానికి జనసేన నాయకులు, జనసైనికులు హాజరయ్యారు.

పవన్ కళ్యాణ్ పై వ్యక్తిగత విమర్శలు మానుకోవాలి

శతఘ్ని న్యూస్: పవన్ కళ్యాణ్ పై వ్యక్తి గత విమర్శలు మాని అభివృద్ధిపై దృష్టి సారించాలని జనసేన పార్టీ రాయలసీమ కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి హితవు పలికారు. శుక్రవారం జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జనసేన పార్టీ చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరామ్ రాయల్, జనసేన పార్టీ రాష్ట్ర చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర మాట్లాడుతూ ఉద్యోగులు చేస్తున్న దర్నాకు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మద్దతు ఇస్తే ఆయనపై వ్యక్తిగత విమర్శలు చేయడం వైసిపి నాయకులకే చెల్లిందన్నారు. పవన్ కళ్యాణ్ ప్రజలకు దత్తపుత్రుడు కాని ఓ వ్యక్తికో, ఓ పార్టీకో, ఓ సంస్థకో కాదనే విషయం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, వైసిపి నాయకులు గుర్తించాలని హితవు పలికారు. రైల్వే లైన్, మదనపల్లె జిల్లా విషయంలో వైసిపి ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. మ్యాచింగ్ గ్రాంటు చెలించడంలో వెనకడుగు వేసి ఈ ప్రాంత ప్రజలకు తీరని అన్యాయం చేసి రైల్వే లైన్ లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, జగదీష్, ఫాజిల్, ఫణింద్ర కుమారి, సనావుల్లా, పద్దు టైగర్, రెడ్డెమ్మ, గజ్జల రెడ్డెప్ప, పవన్ కుమార్, మారప్పనాయక్, లోకేష్, నవీన్ పాల్గొన్నారు.

జనసేన పార్టి రాజమండ్రి మున్సిపల్ కార్పోరేషన్ కమిటీ కార్యాదర్శిగా ముమ్మిడి భాగ్యలక్ష్మి

శతఘ్ని న్యూస్: రాజమండ్రి, జనసేన పార్టీ రాజమండ్రి మున్సిపల్ కార్పోరేషన్ కమిటీ కార్యాదర్శిగా నియమితమైన ముమ్మిడి భాగ్యలక్ష్మి తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు కందుల దుర్గేష్, రాజమండ్రి అధ్యక్షులు వై. శ్రీనివాస్, రాజమండ్రి నగర ఇంచార్జి అనుశ్రీ సత్యనారాయణ కి కృతజ్ఞతలు తెలపటం జరిగింది. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు ప్రజల్లోకి తీసుకెళ్లి, పేద ప్రజల అభ్యునతికి కృషిచేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

జనసేన నగర ప్రధాన కార్యదర్శిగా షేక్ భాషా లిమ్రా

శతఘ్ని న్యూస్: రాజమహేంద్రవరం, జనసేన పార్టీ రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాదర్శిగా షేక్ భాషా లిమ్రా నియమితులయ్యారు. జనసేన పార్టీకి సంబంధించి నగర కమిటీని జనసేన తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ ప్రకటించటం జరిగింది. అందులో భాగంగా పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేస్తున్న షేక్ భాషా లిమ్రాను రాజమహేంద్రవరం నగర ప్రధాన కార్యాదర్శిగా నియమించటం జరిగింది. షేక్ భాషా లిమ్రాను ప్రధాన కార్యదర్శిగా నియమించటంపట్ల పలువురు మైనారిటీ నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు హర్షం వ్యక్తంచేసారు. ఈ సందర్భంగా షేక్ భాషా లిమ్రా మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, జనసేన రాష్ట్రంలో మైనారీటిలకు అండగా ఉందని, మరింత అంకిత భావంతో పనిచేస్తూ, పార్టీని నగరంలో మరింత బలోపేతం చేయటానికి కృషి చేస్తానని తెలియజేసారు. తనకు ఈ అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్, జనసేన పార్టీ రాజమండ్రి కార్పొరేషన్ అధ్యక్షులు వై.శ్రీనివాస్, నగర ఇన్చార్జ్ అనుశ్రీ సత్యనారాయణలకు షేక్ భాషా లిమ్రా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

రాజమండ్రి రూరల్ జనసేన మండల కమిటీ నాయకులకు అభినందనలు తైపిన కాతేరు జనసేన

శతఘ్ని న్యూస్: రాజమండ్రి, జనసేన పార్టీ రాజమండ్రి రూరల్ మండల కమిటీ ప్రధానకార్యదర్శిగా నియమితులైన ఎం. శ్రీనివాస్ ని కార్యదర్శిగా నియమితులైన జి.రాజేశ్వరి ని స్థానిక కాతేరు గ్రామ కార్యకర్తలు కలసి అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మణికంఠ, శేఖర్, వంశీ, హనుమంతు, బాబీ, వరుణ్, సందీప్ మరియు తేజ పాల్గొన్నారు.